Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 14] AMARAVATI, MONDAY, 20th MARCH, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2023.

## L. A. Bill No. 14 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH COMMISSION FOR BACKWARD CLASSES OTHER THAN SCHEDULED CASTES AND SCHEDULED TRIBES IN THE STATE OF ANDHRA PRADESH ACT, 2019.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh (Amendment) Act, 2023. *Short Title and Commencement.*

   (2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

2. In the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019 (herein after feferred to as the Principal Act), in sub-section (1) of section.4, for the words "three (3) years", the words *Amendment of section 4. Act N.o. 19 of 2019.*

"two (2) years'* shall be substituted and after the words "assumption of office", the words "and further term may be extended for a maximum period of two (2) years" shall be added at the end.

Amendment of section 5.

**3.** In the Principal Act, in sub-section (1) of section 5, for the words and the expression "three (3) years", the words "two (2) years and further term may 'be extended for a maximum period of two (2) years" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh constituted the State Commission for Backward Classes to exercise the powers conferred on and to perform the functions assigned to it under the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019 (Act No. 19 of 2019.)

In the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019, sections.4(1) and 5(1) stipulates the term of office of Chairman and Members of the Commission wherein the term of the office is 3 (three) years.

The Government of Andhra Pradesh have decided to reduce the term of office of the Chairman and Members to "two years" instead of "three years" to give the opportunity to more persons belonging to Backward Classes from amongst persons of ability, integrity and having outstanding record of selfless service to the cause of justice for the Backward Classes to be appointed as Chairman and Members of the Commission.

Accordingly, after careful examination, the Government have decided to amend Sections 4 and 5 of. the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh Act, 2019 (Act No. 19 of 2019.)

The Bill seeks to achieve the above objective.

**CHELLUBOYINA SRINIVASA VENUGOPALA KRISHNA,**
Minister for Backward Classes Welfare,
Information & Public Relations and Cinematography,
Government of Andhra Pradesh.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh (Amendment) Bill, 2023 authorize the Government to issue notification to carry out the purposes Of the Act.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

**CHELLUBOYINA SRINIVASA VENUGOPALA KRISHNA,**
Minister for Backward Classes Welfare,
Information & Public Relations and Cinematography.
Government of Andhra Pradesh.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Commission for Backward Classes other than Scheduled Castes and Scheduled Tribes in the State of Andhra Pradesh (Amendment) Bill, 2023 after it is passed by both the Houses of Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**CHELLUBOYINA SRINIVASA VENUGOPALA KRISHNA,**
Minister for Backward Classes Welfare,
Information & Public Relations and Cinematography,
Government of Andhra Pradesh.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2023లోని 14వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోకి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని, 4వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లో "మూడు (3) సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు (2) సంవత్సరములు" అను పదములను ఉంచవలెను మరియు "పదవి స్వీకరణ నుండి" అను పదముల తరువాత "మరియు పదవీ కాలాన్ని గరిష్ఠంగా మరొక రెండు (2) సంవత్సరాల కాలావధికి పొడిగించవచ్చును" అను పదములను చివరన చేర్చవలెను. 4వ పరిచ్ఛేదమునకు సవరణ. 2019లోని 19వ చట్టము.

3. ప్రధాన చట్టములోని 5వ. పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లోని "మూడు (3) సంవత్సరములు" అను పదములు మరియు పదబంధమునకు బదులుగా "రెండు (2) సంవత్సరములు మరియు పదవీ కాలాన్ని గరిష్టంగా మరొక రెండు (2) సంవత్సరాల కాలావధికి పొడిగించవచ్చును" అను పదములను ఉంచవలెను. 5వ పరిచ్ఛేదమునకు సవరణ.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019 (2019లోని 19వ చట్టము) క్రింద తనకు ప్రదత్తం చేసిన అధికారములను వినియోగించుకొనుటకు మరియు తనకు కేటాయించిన కృత్యములను నిర్వర్తించుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెనుకబడిన తరగతుల కొరకు రాష్ట్ర కమీషనును ఏర్పాటు చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019లోని 4(1) మరియు 5(1) పరిచ్ఛేదములు, కమీషన్ యొక్క ఛైర్మన్ మరియు సభ్యుల పదవీ కాలమును నిబంధిస్తున్నవి, అందులో పదవీకాలము 3 (మూడు) సంవత్సరములుగా ఉన్నది.

కమీషన్ ఛైర్మన్ మరియు సభ్యులుగా నియమించబడుటకుగాను వెనుకబడిన తరగతుల వ్యక్తులలో నుండి సామర్థ్యము, నైతిక నిష్ఠ మరియు న్యాయమును అందించుటకుగాను నిస్వార్థమైన సేవ చేయడంలో విశిష్టమైన రికార్డును కలిగియున్న వెనుకబడిన తరగతులకు చెందిన ఎక్కువ మంది వ్యక్తులకు అవకాశం కల్పించడానికి ఛైర్మన్ మరియు సభ్యుల యొక్క పదవీకాలమును "మూడు సంవత్సరములకు" బదులుగా "రెండు సంవత్సరములకు" తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినది.

తదనుసారముగా, నిశితముగా పరిశీలించిన మీదట, ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను చట్టము, 2019 (2019లోని 19వ చట్టము)లోని 4 మరియు 5 పరిచ్ఛేదములను తగు రీతిగా సవరించవలెనని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లుపై లక్ష్యాన్ని సాధించుటకు ఉద్దేశిస్తున్నది.

చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ
వెనుకబడిన తరగతుల సంక్షేమ, సమాచార మరియు
పౌర సంబంధాలు & సినిమాటోగ్రఫి శాఖా మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను (సవరణ) బిల్లు, 2023లోని ఖండము 1(2)ను ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకుగాను అధిసూచన జారీ చేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిస్తున్నది.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ
వెనుకబడిన తరగతుల సంక్షేమ, సమాచార మరియు
పౌర సంబంధాలు & సినిమాటోగ్రఫి శాఖా మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్‌లో అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి వెనుకబడిన తరగతుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషను (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలిలోని ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ
వెనుకబడిన తరగతుల సంక్షేమ, సమాచార మరియు
పౌర సంబంధాలు & సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.